కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 16, మే 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## బీఆర్ఎస్ కీలక సమావేశానికి ఎంపీ వద్దిరాజు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** శాసనమండలికి ఈనెల 27వతేదీన నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి జరిగే ఉప ఎన్నిక సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావు తెలంగాణ భవన్ లో బుధవారం ఈ ఉమ్మడి జిల్లాలకు చెందిన పార్టీ ప్రముఖులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ ఖమ్మం లోకసభ నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్,తాతా మధు, మహబూబాబాద్ లోకసభ నియోజకవర్గ అభ్యర్థి మాలోతు కవిత, పార్టీ సీనియర్ నాయకులు దిండిగల రాజేందర్,ఆర్జేసీ కృష్ణ,ఉప్పల వెంకటరమణ తదితరులతో కలిసి హాజరయ్యారు.



# ఇక ప్రజా క్షేత్రంలోకి మంత్రి శీనన్న

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా పాలేరు నియోజకవర్గ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునేందుకు ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. తొలి విడతలో ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎంపిక చేసిన పలు గ్రామాల్లో పర్యటించేలా ప్రణాళిక రూపొందించుకు న్నారు. 17న ఖమ్మం రూరల్, 18న నేలకొండపల్లి, 19న తిరుమలాయపాలెం, 20న కూసుమంచి మిగతా 2లో..



## డివిజన్ నాయకులు, కార్యకర్తలతో తాండ్ర వినోదరావు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలోని 25, 26, 37, 39, డివిజన్ ముఖ్య నాయకులు , కార్యకర్తలతోటి ఖమ్మం పార్లమెంటరీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద రావు ఆత్మీయ సమావేశము ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా తాండవినోద రావు మాట్లాడుతూ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా భారతీయ జనతా పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని ఖమ్మంలో కూడా కమలం వికసిస్తుందని ధీమా వ్యక్తం చేయడం జరిగినది. ప్రతి ఒక్కరికి రుణపడి మిగతా 2లో..




4లో

## కులనిర్మూలన సిద్ధాంత వైతాళికుడు మారోజు వీరన్న

# స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ఠ బందోబస్తు

**ఖమ్మం, మే 15, కెరటం న్యూస్:** స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను సందర్శించి, భద్రతను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను పరిశీలించి, విధుల్లో ఉన్న సాయుధ బలగాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద మిగతా 2లో..



# ఇక ప్రజా క్షేత్రంలోకి మంత్రి శీనన్న

(మొదటిపేజీ తరువాయి..)

మండలాల్లో ఆయన పర్యటన సాగనుంది.

**ప్రజల వద్దకే పాలన అనే రీతిలోనే..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ప్రజల వద్దకే పాలన అందిస్తామని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ బాధితులు తిరగాల్సిన అవసరం లేదని చెబుతూ వస్తోంది. ఇదే తరహాలో మంత్రి పొంగులేటి సైతం తనను ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపించిన పాలేరు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి ప్రజల వద్దకు వెళ్లేలా నిర్ణయం తీసుకున్నారు. నేరుగా కలిసి.. వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకుని వీలైతే అక్కడికక్కడే పరిష్కారం చూపేలా ప్రణాళిక రూపొందించుకున్నారు.

**ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాలు...**

నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాలు ఉండగా ఒక్కో మండలంలో ముప్పైకి పైగా గ్రామాలున్నాయి. కాగా వాటిలో తొలి విడతలో ప్రతి మండలంలో 15 నుంచి 18 గ్రామాల్లో పర్యటించను న్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సైతం స్థానిక ప్రజలతో కలిసి చేసేలా కసరత్తు జరుగుతోంది. ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాల పాటు సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఆ సమావేశంలోనే బాధితుల నుంచి వినతులను స్వీకరించి, సత్వర పరిష్కారం చూపే ప్రయత్నం చేయనున్నారు.

# డివిజన్ నాయకులు, కార్యకర్తలతో తాండ్ర వినోదరావు



(మొదటిపేజీ తరువాయి..)

ఉంటానని అన్నారు . ఒక్క అవకాశం వస్తే ఖమ్మం జిల్లా ప్రజలకు ఎల్లవేళలా తన సేవలు అందిస్తానని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగి న కార్యక్రమంలో తాండ్ర వినోద రావు సతీమణి వినీలా లక్ష్మీ కుమారి, సీనియర్ నాయకులు గింట్యాల విద్యాసాగర్, మందా సరస్వతి, బోయినపల్లి చంద్రశే ఖర్, పిల్లలమర్రి వెంకటనారాయణ, నరేష్, డీకొండ శ్యాంసుందర్, చింతమల్ల వీరస్వామి, దాసరి మధుసూదన్ రావు, డోకుపర్తి రవీంద్ర కుమార్, కొంకిమళ్ళ మృత్యుంజయ రావు, పోలిశెట్టి పద్మావతి, సోడే ధర్మేందర్, ధారా శ్యాము, రామారావు, గోలి ఫణి కుమారి, మన్యం నాగమణి, బండారు శ్రీనివాస రావు, ఆకుల మురళి చౌడవరపు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ఠ బందోబస్తు

(మొదటిపేజీ తరువాయి..)

ఏర్పాటు చేసిన లైట్లు 24 గంటలు ఆన్ లో ఉంచాలన్నారు. స్ట్రాంగ్ రూం సిసి కెమెరాల వ్యూ కోసం ఏర్పాటుచేసిన ఎల్ఇడి తెరలను పరిశీలించి, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవా లని అన్నారు. స్ట్రాంగ్ రూంల పరిశీలనకు ఎంట్రీ పాస్ ఉన్న అభ్యర్థులు, ఏజెంట్లకు అనుమతించాలని ఆయన తెలిపారు. కౌంటింగ్ రూంల ఏర్పాటు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం అప్రమత్తంగా వుంటూ, భద్ర తా చర్యలు చేపట్టాలని రిటర్నింగ్ అధికా రి అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాదరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెం డెంట్ రాంబాబు, అధికారులు తదితరులు ఉన్నారు.







# విజయవంతమైన ఫిజియోథెరపీ వైద్య శిబిరం



**చింతకాని కెరటం న్యూస్:** తెలంగాణసమగ్ర శిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో, మరియు, చింతకానిమండల విద్యాశాఖ అధికారి శ్రీ మోదుగు శ్యాంసన్ గారి పర్యవేక్షణలోఈరోజు  మండల పరిధిలోని వందనం గ్రామ పంచాయతీ ఆవరణలో  ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి శారీరిక అంగవైకల్యం గల చిన్నారులు వారి తల్లిదండ్రులతో వచ్చి ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండలం డిప్యూటీ తాహసిల్దార్ గౌరవ వీరభద్ర నాయక్, గ్రామపంచాయతీ సెక్రెటరీ చెవుల మహేష్ చింతకాని మండల ప్రత్యేక అవసరాల బాల బాలికల భవిత కేంద్రం నిర్వాహకులు కవి కొండలశ్రీనివాస కృష్ణారావు, ఐ ఈ ఆర్ పి భూక్య దసిలి, ఫిజియోథెరపీ వైద్యురాలు డాక్టర్ జీ వసంత అంగన్వాడి కేంద్ర నిర్వాహకురాలు అరుణ పాల్గొన్నారు.

# రాయల శేషగిరిరావు మృతికి ఎంపీ వద్దిరాజు సంతాపం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** ఖమ్మం డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ రాయల శేషగిరిరావు మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు,బీఆర్ఎస్ కు ఆయన విశేష సేవలందించారని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఆయన మృతి వల్ల బీఆర్ఎస్ కు, ఖమ్మం జిల్లాకు తీరని లోటు అన్నారు. శేషగిరిరావు కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# రాయల శేషగిరిరావు మృతికి బీఆర్ఎస్ నాయకుల సంతాపం



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్ :** ఖమ్మం జిల్లా మాజీ డిసిఎంఎస్ ఛైర్మెన్ రాయల వెంకట శేషగిరిరావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ ఛైర్మన్ కమల్ రాజ్ తదితరులు నివాళు లు అర్పించారు. వీరితో పాటు సంతపం తెలిపిన వారిలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి ఉన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఖమ్మం జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ రాయల వెంకట శేషగిరిరావు అకాల మరణ వార్త తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నేతలు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ చైర్మన్ కమల్ రాజ్ గార్లు హుటా హుటిన సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ చేరుకొని వారి పార్థివ దేహాన్ని సందర్శించారు. వారి అకాల మరణం పట్ల చింతిస్తున్నట్లు తెలిపారు. మంచి నాయకుడిని కోల్పోయామని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి మరణం పట్ల రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలిపి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# డయాగ్నస్టిక్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలి

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలో డయాగ్నస్టిక్ కేంద్రాలు నిలువు దోపిడీకి అడ్డాలుగా మారాయని ఆసుపత్రి వర్గాలు ల్యాబుల యజమానులు కుమ్మక్కై రోగులను పిండి పిప్పి చేస్తున్నారని ఇలాంటి సెంటర్లపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు గురువారం నాడు ఖమ్మం నగరంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ అవసరం లేని పేషెంట్లకు సైతం వేలాది రూపాయలతో స్కానింగ్ చేస్తూ రోగులను నిలువు దోపిడీ చేస్తున్నరని ఆయన మండిపడ్డారు హాస్పిటల్స్ డయాగ్నిక్ సెంటర్స్ కుమ్మక్కై అదనపు ధరలు వసూలు చేస్తున్నారని నాణ్యమైన రిపోర్టులు కూడా చేయకుండా మొక్కుబడిగా తూతూ మంత్రంగా చేస్తున్న వైనం బహిరంగ రహస్యమైనని ఈ దోపిడీపై అధికారులు స్పందించి అధిక ఫీజులు తప్పుడు స్కానింగ్లు అవసరం లేకుండా చేస్తున్న సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో ఆకాల వర్షంతో పంటలు, పండ్లు కూరగాయలు తోటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు ఎన్ఎస్పి క్యాంపులో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన మాస్ లైన్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఖమ్మం జిల్లాలో 11 మండలాల్లో 548 మంది రైతులు చెందిన 2000 ఎకరాలలో మామిడి తోటలో బొప్పాయి తోట దెబ్బతిన్నాయని అదే విధంగా ఇండ్లు రేకుల షెడ్లు కుప్పకూలాయని విద్యుత్ తీగలు వేలాడటం వెళ్లాయని వల్ల పశువులు మృతి చెందాయని ఆయన వివరించారు ఈ అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్నే పేదలను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులు కె శ్రీను సురేష్ అశోక్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# అంబటి వెంకటయ్యకు మల్లు నందిని నివాళులు





63,64

**చింతకాని, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సతీమణి, అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన అంబటి శాంతయ్య తండ్రి ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు అంబటి వెంకటయ్య దశ దిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండలం ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు, టీపీసీసీ నెంబర్ వద్దే నారాయణరావు, మాజీ మధిర మర్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి బాస్కర్ జిల్లా నాయకులు బుల్లెట్ బాబు ,దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవింద రావు, మమ్మీ అశోక్, కంచు మూర్తి రామకృష్ణ, ఆలస్యం బసవయ్య, ఎస్కె అబ్దుల్ మసీద్, గ్రామ శాఖ అధ్యక్షుడు కంభం వీరభద్రం, వెచ్చా మంగయ్య, ముత్తినేని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కులనిర్మూలన సిద్ధాంత వైతాళికుడు మారోజు వీరన్న


- కాకి భాస్కర్, బహుజన కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పొడకండి రాంబాబు
- భవిష్యత్తు కాలాన్ని ప్రభావితం చేసిన కామ్రేడ్ మారోజు వీరన్నకు విప్లవ జోహార్లు



**ఖమ్మం టౌన్, మే 15, కెరటం న్యూస్ :** కులనిర్మూలన సిద్ధాంత వైతాళికుడు మారోజు వీరన్న అని మాజీ పి.డి.ఎస్.యూ నాయకులు కాకి భాస్కర్, బహుజన కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పొడకండి రాంబాబులు అన్నారు. ఖమ్మం నగరంలోని ఖానాపురం హవేలీలో లింగనబోయిన లక్ష్మణ్ అధ్యక్షతన పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక కార్యాలయంలో బుధవారం మే 16 మారోజు వీరన్న వర్ధంతి సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీ.డి.ఎస్.యు మాజీ నాయకులు కాకి భాస్కర్ హాజరై మాట్లాడుతూ... మారోజు వీరన్న ఓ సిద్ధాంతకర్త అని అతను ఈ దేశాన్ని విముక్తి చేసే సిద్ధాంతాన్ని రాశాడని అన్నారు. ఆనాడు లెనిన్ రష్యాలో ఏం చేయాలని రాస్తే, మారోజు ఇండియాలో ఏం చేయాలని ఓ పుస్తకాన్ని రాశాడన్నారు. సాంప్రదాయ కమ్యూనిస్టులను చీల్చి చెండాడారన్నారు. ఈ దేశంలో కులం ఉందని ఇది కులవర్గ సమాజమని, మీరు మాత్రం వర్గ సమాజం అనడం వెనక పెద్ద కుట్ర దాగి ఉందని, మీరంతా అగ్రకులాలే, పార్టీలో నిర్ణయాలు చేసే అధికారంలో ఉండబట్టే మీరు పూలే, అంబేద్కర్ లను విస్మరించారన్నారు. అందుకే ఈ దేశంలో విప్లవం విజయవంతం కావడం లేదని ఆ పార్టీలను ప్రజల సమక్షంలో ఎండగట్టాడన్నారు. అంతా మాత్రమే కాదు అణగారిన కులాలను కూడగట్టి సంఘాలను నిర్మించి ఈ రాజ్యంపై తిరుగుబాటు చేయించిన కులనిర్మూలన సిద్ధాంత వైతాళికుడు కామ్రేడ్ మారోజు వీరన్న అని కొనియాడారు. దళిత బహుజన పితామహుడని అంతటి మహనీయుని చంద్రబాబు పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. బహుజన కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోడకండి రాంబాబు మాట్లాడుతూ... 1996 ప్రాంతంలోనే సామాజిక తెలంగాణ కోసం గళం విప్పిన వాడు మారోజు వీరన్న అన్నారు. చిన్న రాష్ట్రాల్లోనే అణగారిన కులాలకు అభివృద్ధి జరుగుతుందని చెప్పిన అంబేద్కర్ మాటలను కొనసాగింపుగా సామాజిక తెలంగాణ పేరుతో 3000 సభలు నిర్వహించి సూర్యాపేటలో ఆగస్టు 10, 1997న భారీ బహిరంగసభను నిర్వహించి తెలంగాణ ప్రజల్లో ఉన్న రాష్ట్ర కాంక్షను ఈ సమాజానికి చూపించాడన్నారు. ఈ ప్రభంజనం చూసి తట్టుకోలేక ఆంధ్ర కమ్మ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మారోజును ఇలానే వదిలేస్తే పెద్ద నష్టమే జరుగుతుందని బావించి అత్యంత కిరాతకంగా మారోజుని హత్య చేయడం జరిగినదని ఆరోపించారు. ఆ దుర్మార్గులు మారోజుని భౌతికంగా దూరం చేశారేమో కానీ దళిత బహుజన జాతుల్లో ఏప్పటికి బ్రతికే ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల గుతప్పదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ధారా వెంకయ్య, సేవాలాల్ నాయకులు బానోత్ కిషన్ నాయక్, కంటెస్టింగ్ పార్లమెంట్ అభ్యర్థి ఆంతోని సురేష్ దక్కలి, కొంగర శ్రీను, కుమ్మరి ప్రభాకర్ తదిరులు పాల్గొన్నారు.

# 19న సీపీఎం ఖానాపురం హావేలి ఆఫీస్ ప్రారంభోత్సవం

- హాజరుకానున్న కేరళ మాజీ వైద్యశాఖ మంత్రి శైలజ టీచర్



**ఖమ్మం, మే 15, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ వద్ద నిర్మించిన సీపీఎం ఖానాపురం హవేలీ కార్యాలయాన్ని ఈ నెల 19 వ తేదీన ప్రారంభిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఖానాపురం హవేలీ ఆఫీసులో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం దొంగల తిరుపతిరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నున్నా మాట్లాడారు. అమరజీవి సత్తెనపల్లి రామకృష్ణ స్మారక భవనం పేరుతో ఖానాపురం హవేలీ కార్యాలయం నిర్మించామన్నారు. ఈ భవన ప్రారంభోత్సవానికి కేరళ మాజీ వైద్య శాఖమంత్రి శైలజ టీచర్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ భవన ప్రారంభోత్సవం సందర్భంగా సీపీఎం కార్యాలయం నుండి సాయంత్రం 4 గంటలకు రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు నిర్వహిస్తున్నట్లు, ఈ కవాతు సిపిఎం జిల్లా ఆఫీసు సుందరయ్య భవనం వద్ద ప్రారంభమై, హావేలి ఆఫీసు వద్దకు చేరుకుంటుందన్నారు. అనంతరం కార్యాలయం వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతారని తెలిపారు. భవన ప్రారంభోత్స వానికి సీపీఎం శ్రేణులు, అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, వై.విక్రమ్, మాచర్ల భారతి, మీరా సాహెబ్, యర్రా శ్రీనివాస్, జబ్బార్, బండారు రమేష్, మెరుగు సత్యనారాయణ, కేవీ. నవీన్, భూక్య శ్రీనివాస్, కుర్రి వెంకట స్వామి, రమ్య, అమరావతి, బీవీకే ఇన్చార్జ్ వై. శ్రీనివాసరావు, తోట నాగరాజు, కే.పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బాదావత్ సాకుకూ ఘనంగా నివాళులు



**ఖమ్మం, మే 15, కెరటం న్యూస్:** మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ( ఆసిఫాబాద్ ) శంకర్ నాయక్ మాతృమూర్తి బాదావత్ సాకు పెద్దకర్మ బుధవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం లచ్య తండా ( గొల్ల చర్ల ) లో జరుగగా పలువురు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బద్రు నాయక్, నాయకులు రవీంద్ర నాయక్, వీరన్న నాయక్, వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భుక్య ఉపేంద్ర బాయి, నాయకులు జ్యోతి, చందు తదితరులు బాదావత్ సాకు పెద్ద కర్మ లో పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.

## శేషగిరి రావు మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ సంతాపం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ రాయల శేషగిరి రావు కొద్దిసేపటి క్రితం మృతి చెందారు. వారి మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు బుధవారం ఒక ప్రకటన ద్వారా సంతాపం వ్యక్తం చేశారు. వారి మరణం బాధాకరమని వారితో ఉన్న సాన్నిహిత్యాన్ని పువ్వాడ గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## రాయల శేషగిరి రావు మృతి పట్ల నామ సంతాపం

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్ :** ఖమ్మం మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరి రావు కొద్దిసేపటి క్రితం మృతి చెందారు. వారి మృతి పట్ల నామ నాగేశ్వరరావు ఒక ప్రకటన ద్వారా సంతాపం వ్యక్తం చేశారు. వారి మరణం బాధాకరమని వారితో ఉన్న సాన్నిహిత్యాన్ని నామ గుర్తు చేసుకున్నారు. గత 20 ఏళ్లుగా ఆయనతో ఉన్న అనుబంధం, తెదేపా లో కలిసి ఉన్న సాన్నిహిత్యాన్ని తలుచుకుని బాధపడ్డారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని నామ భగవంతుడిని ప్రార్థించారు.

# అకాల వర్షానికి ధ్వంసం అయిన ఇండ్లు

- **మంత్రి దృష్టికి తీసుకెళ్ళి ఆదుకుంటామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు**



**కూసుమంచి, కెరటం న్యూస్:** మంగళవారం అకాలంగా కురిసిన భారీ వర్షాలకు గాలి వానలకు కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో రేకుల ఇండ్లు పైకప్పులు లేచిపోయాయి. దీంతో ప్రజలు నష్టపోయారు. ఈ విషయం



తెలుసుకున్న కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగబండ తండా గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు చెందిన ఇండ్లను పరిశీలించారు. కాంగ్రెస్ యువ నాయకుడు వడ్తియా సైదులు నాయక్ ఇంటి పై రేకులు లేచి పోవడం వల్ల ఇంట్లో ఉన్న ధాన్యం, వస్తువులన్నీ తడిసిపోయాయి. వాటిని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు, సైదులు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చడం జరిగింది. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకుడు వడ్తియా సుందర్ నాయక్ సతీమణి ఇటీవలే అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా ఆమెను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, కూసుమంచి పొంగులేటి గారి ఆఫీస్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి , జిల్లా నాయకులు ఎండీ.హాఫీజుద్దిన్, మండల పార్టీ అధ్యక్షుడు మట్టే గురవయ్య, మండల నాయకులు పెంద్ర అంజయ్య, జూకూరి గోపాల రావు, కూసుమంచి మండల కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చీమలదారిగోపి గౌడ్, వెంకటేష్, వడ్తియా సుందర్, బానోతు రమేష్ నాయక్, మాజీ సోసైటీ చైర్మన్ వెంకన్న, బొంగా నాయక్, బిక్షం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చెరుకూరి మురళీకృష్ణ సంస్మరణ సభ...

- **హాజరుకానున్న తమ్మినేని**

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** మండలంలోని కామంచికల్లు గ్రామానికి చెందిన సిపిఎం నాయకుడు చెరుకూరి మురళీకృష్ణ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఈ నెల నాలుగో తేదీన మరణించారు. మురళీకృష్ణ దశదినకర్మ సందర్భంగా నేడు(గురువారం)కామంచికల్లు గ్రామంలో సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు సీపీఎం రఘునాధ పాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి, రూరల్ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్ లు బుధవారం తెలిపారు.ఈ సంస్మరణ సభకు సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.సంస్మరణ సభ ఉదయం 10 గంటలకు ప్రారంభ మవుతుందని, మండలాలలోని సీపీఎం శ్రేణులు,అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.


# స్ట్రాంగ్ రూంల భద్రతను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్ :** స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను సందర్శించి, భద్రతను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను పరిశీలించి, విధుల్లో ఉన్న సాయుధ బలగాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాదరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు ఉన్నారు.

# సూర్యనారాయణ, రుక్మిణి మృతికి పలువురి సంతాపం





**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** కారు ప్రమాద దుర్ఘటనలో బోనకల్ ఖమ్మం రోడ్డులో ముష్టి కుంట్ల గ్రామ సమీపంలో మృతి చెందిన విశ్రాంత జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ కొత్తూరు సూర్యనారాయణ (93)వారి సతీమణి రుక్మిణి భౌతికకాయంలను సందర్శించి నివాళులు అర్పించి సంతాపం ప్రకటించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం పలువురు సంతాపం వ్యక్తం చేశారు. రామనాధం తో పాటు టీడీపీ సీనియర్ నాయకులు రావి కోటేశ్వరరావు డాక్టర్ వాసిరెడ్డి సతీష్ సిపిఎం నాయకులు కట్టా గాంధీ, విశ్రాంత ఎంపిడిఓ మాధవరపు నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు మిరియాల రమణ తదితరులున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి దైర్యం చెప్పి మృతి చెందిన దంపతుల ఇంటిలోనే ఆరు సంవత్సరాలు అద్దెకు న్న డాక్టర్ వాసిరెడ్డి రామనాధం గుర్తు చేసుకొని బాధపడ్డారు.